
## సినిమా

# అంగాంగ అభి'నయం'

అసలే వయ్యారి భామ, అందులోనూ కవ్వించే సోయగాల సరంజామా. ఆమె చూపులో చిలిపితనం. మాటలో కలుపుదనం. పెదవి విరుపులో చురుకుదనం. నడకలో నాజూకుదనం. ఇలా ఎన్నైనా చెప్పవచ్చు. ఆ పడుచు పిల్లను గురించి. ఆమె అభినయశ్రీ. ఒకనాటి శృంగార తార అనూరాధ తర్వాత ఆమె వారసురాలుగా ఆకట్టుకొంటున్న అభినయం ఆమె

### అభినయశ్రీ సొంతం

సొంతం. కుర్రకారులో తన పట్ల ఆకర్షణ నిలుపుకొని ఆటపాటల్లో మునిగి తేలిన వలపుదనం ఆమెది. మొదట్లో వాంప్ టచ్‌తో కవ్వించినా ఇప్పుడు ఈమె నాయికగా కూడా నటిస్తోంది. కమెడియన్ వేణుమాధవ్ హీరోగా నటిస్తున్న 'హంగామా' చిత్రంలో అభినయశ్రీ కథానాయికగా నటిస్తూంది. ఈనాటి కథానాయికలంటే అర్ధ నగ్న రూపాలే కదా! ఈ చిత్రంలో ఆమె అర్ధ నగ్న దృశ్యమాలికను కనులారా చూడొచ్చు. మనసారా ఆనందించొచ్చు.



'ధైర్యం'లో నితిన్, రైమాసేన్

# తనూరాయ్‌కి తనువే ఆస్తి

దక్షిణాదిని మిసహాయిస్తే తెలుగులో బాలీవుడ్ తారా మణుల తాకిడి ఎక్కువగానే వుంది. ముంబాయి నాయికల్ని ఇక్కడికి తీసుకొచ్చి మన హీరోలతో చిందులు వేయించే సాంప్రదాయం ఇటీవల ఎక్కువై పోయింది. దానికి భిన్నంగా ముంబాయి నుంచి కాకుండా ఒక బెంగాలీ భామను మనవాళ్ళ తెరమీదికి తీసుకొచ్చారు. ఆమె పేరు తనూరాయ్. ఆమె

### అర్ధనగ్న ప్రదర్శనకు ఓ.కే.

ఇప్పటికే పదహారణాల తెలుగు పిల్లగా కొన్ని చిత్రాల్లో నటించి రాణించింది. తన అందంతో, అభినయంతో ప్రేక్షకులను మెప్పిస్తూ వుంది. ఈ వాలుకళ్ల వయ్యారి, తేనెకళ్ల సింగారి, సెక్సీగా కన్పించక పోతే ప్రస్తుత తెలుగు సినీ రంగంలో రాణించలేమని అర్థం చేసుకుంది. అర్ధ నగ్న దుస్తులకు అలవాటు పడాలని ఆలోచిస్తూ వుంది. కుర్రకారు ప్రేక్షకుల కళ్లలో, కలల్లో రాణించాలంటే శరీరంలో అంతా కాకపోయినా కొంతైనా చూపించక తప్పదు.

# అన్నీ విప్పాల్సిందే

బాలీవుడ్‌లో ప్రస్తుతం వున్న పోటీ వాతావరణంలో ఫలానా క్యారక్టర్ చేస్తానని గిరి గీసుకోవడం ఎస్టాబ్లిష్ అయిన తారలకు చెల్లుతుందేమో కానీ ఇప్పుడిప్పుడే నిలదొక్కుకొనే తన వంటి తారలకు చెల్లదంటుంది సమీరారెడ్డి. ఒకవేళ అలా అంటే మరుక్షణం ఆ అవకాశాలను ఎవరో ఒకరు కొట్టేస్తారు. ఇప్పుడు నా వయసు ఒక పూలతోట వంటిది. నిండుగా విరిసిన పరువాలతో అందరినీ మురిపిస్తా. హీరోయిన్ పాత్రలకు సరిపోననుకొన్నప్పుడు, ప్రధాన పాత్రలు లేవనుకొన్నప్పుడు పరిశ్రమను వదిలేస్తా. పెళ్లి చేసుకొని పిల్లా పాపల్తో కాలక్షేపం చేస్తా. భవిష్యత్‌లో ఎప్పటికైనా బిజినెస్ ఉమెన్ అవుతానంది.

**సమీరారెడ్డి**

### కాజోల్ కాపురంలో కలతలు

బాలీవుడ్‌లో గౌరవ ప్రదమైన భర్తల్లో ఒకడుగా పేరు తెచ్చుకొన్న అజయ్ దేవగన్ ప్రతిష్టకు మచ్చ ఏర్పడేటట్లుంది. ఇషా డియోల్‌తో అతనికి లింకులున్నట్లు ప్రచారం జరుగుతుంది. యువలో తొలిసారిగా కలసి నటించిన ఈ ఇద్దరూ ప్రస్తుతం 'మై ఐసా హీహు' సినిమాలో జంటగా నటిస్తున్నారు. అజయ్‌కు క్లోజ్ ఫ్రెండయిన బాబీ డియోల్ చెల్లెలే ఇషా. ఈ వ్యవహారమై అతను మాట్లాడుతూ అజయ్ మంచి తండ్రి. చక్కని భర్త. అతని వైవాహిక జీవితంలో సమస్యలు సృష్టించాలని కొంతమంది ఎందుకు ప్రయత్నిస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. అయితే అజయ్, ఇషా కలిసి నటిస్తుండడం కాజోల్‌కు ఇష్టం లేదనే ప్రచారం సైతం సాగుతుండడం, ఈ విషయమై ఇషా పెదవి విప్పక పోవడంతో జరుగుతున్న ప్రచారంలో ఎంతో కొంత వాస్తవం లేకపోలేదనే అభిప్రాయం బాలీవుడ్‌లో వ్యక్తమవుతుంది.

# రచనకు 'బంగ్లా' భర్త

పలు తెలుగు చిత్రాల్లో నటించి, కొద్ది కాలంగా కన్పడకుండా పోయిన రచన త్వరలో పెళ్లికూతురుగా కన్పించనుంది. మన్నన్ అనే బంగ్లాదేశ్ నటుడితో ఆమె పెళ్లి కుదిరిందట. ఈ బెంగాలీ భామ పూర్తి పేరు రచనా ముఖర్జీ. మన్నన్‌తో రచన ఓ బంగ్లాదేశ్ సినిమాలో నటించింది. అప్పుడే వీరిద్దరి మధ్య ప్రణయం మొగ్గ తొడిగి పెళ్లికి దారి తీసిందట. ప్రస్తుతం రచన మూడు బెంగాలీ సినిమాలలో నటిస్తోంది. ఈ మూడు సినిమాలలో ప్రసేన్‌జిత్ సరసన నటిస్తుండడం గమనార్హం. పెళ్లికి ముందే ఈ మూడు సినిమాలను పూర్తి చేయాలనుకుంటోంది. పెళ్లి తర్వాత సినిమాలలో నటిస్తుందా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేము.

### ప్రశాంతంగా వుంటే అందం చెదరదు

మురారి, ఖడ్గం, ఇంద్ర, మన్మ థుడు, శంకర్‌దాదా ఎంబిబిఎస్ వంటి చిత్రాలలో నటించి సక్సెస్ హీరోయిన్‌గా పేరు గాంచిన సోనాలి బింద్రే పెళ్లయినా అందం తరగని

తొరవ 11వ పేజీలో

# కళ్యాణికి కళ్యాణ శోభ

నటి కళ్యాణి, ధన 51 ఫేం దర్శకుడు సూర్య కిరణ్‌తో పెళ్లి మే 1తేదీ జరగనుంది. శేషు సినిమా ద్వారా కళ్యాణి, సత్యం సినిమా ద్వారా సూర్య కిరణ్ తెలుగు తెరకు పరిచయమయ్యారు. కొద్ది నెలలుగా ప్రేమించుకొన్న వీరి నిశ్చితార్థం జనవరి 23తేదీ జరిగింది. పెళ్లి కేరళలోని కళ్యాణి స్వగ్రామంలో, రిసెప్షన్ హైదరాబాద్‌లో జరగనున్నాయి. పెళ్లి తర్వాత కళ్యాణి తన నటనను కొనసాగిస్తుందో లేదో? ఈ విషయమై ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు.

### చిరంజీవి సరసన భూమిక

ఎన్టీఆర్ సరసన సాంబ సినిమా తర్వాత మరో తెలుగు సినిమాలో దర్శనమివ్వని 'సైలెంట్ ఫేస్' భూమిక టాప్ హీరో చిరంజీవి సరసన తొలిసారిగా నటించేందుకు సిద్ధమయ్యింది. 2003లో ఒక్కడు, సింహాద్రి, మిస్సమ్మ సినిమాలలో నటించి, హీరోయిన్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచిన భూమిక బాలీవుడ్ అవకాశాలతో తెలుగు సినిమాల్లో డేట్స్

తొరవ 11వ పేజీలో




# శుభాకాంక్షలు







మా సోదరి శ్రీమతి నందిమండలం భానుశ్రీ

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులై

నేడు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న శుభసందర్భంగా

ఇవే మా శుభాకాంక్షలు.



సిహెచ్.రమణరాజు

సిహెచ్.రవిరాజు
పాదలకూరు రోడ్డు సెంటర్

ఎం.వెంకటేశ్వరరాజు
NGO's జిల్లా సెక్రటరీ

## గుట్టు రట్టు

5వ పేజీ తరువాయి

వచ్చాయి. దీని మూలం ఎక్కడో కూపీ లాగుతూ వెళ్లేసరికి ఉదయగిరిలో పని చేసే ఒక అయ్యవారి దగ్గర జిల్లాలోని పలువురు ఎమ్మార్వోల సీళ్లు, నమూనా సంతకాలు దొరికాయట. అతడి ద్వారా మొత్తం కథ బయటకు తీస్తున్నారిప్పుడు.

యానాది, పల్లి కాపు, ఈడిగ పెరిక బలిజ, వడ్డె బలిజ, అగ్నికుల క్షత్రియ, సంబన్ భట్రాజు, దూదేకుల, లంబాడీ, కొప్పుల వెలమ, మాల తదితర కులాల పేర్లతో ఈ నకిలీ సర్టిఫికెట్లు సృష్టించినట్లు తెల్సింది. కొప్పుల వెలమ, లంబాడీ వంటి కులాల వారు నెల్లూరు జిల్లాలో మచ్చుకు కూడా లేరు. వీటిపై అధికారులకు అనుమానం రావడానికి కారణం అదే. ఇప్పటి వరకు 23మంది టీచర్లు, ఎనిమిది మంది హెల్త్ అసిస్టెంట్లు దొరికిపోయారు. వారి కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేసి ఉద్యోగాల నుంచి తొలగించారు. కొందరు హెల్త్ అసిస్టెంట్లపై చట్టపరమైన చర్య కూడా చేపట్టబోతున్నట్లు తెలుస్తున్నది. ఇటీవలి సంవత్సరాలలో రిజర్వేషన్ క్యాటగిరి క్రింద జరిగిన అన్ని నియామకాలనూ పరిశీలించమని కలెక్టర్ గారు ఉత్తర్వులు జారీ చేశారు. అందుకోసం ఒక అధికారుల బృందాన్ని కూడా నియమించారని వినికిడి. వారు లోతుకు వెళ్లి పరిశీలన జరిపితే ఎంత మంది వుద్యోగాలకు మూడుతుందో చెప్పలేము. ఉద్యోగం దొరుకుతుందన్న ఆశతో నకిలీ పత్రాల ముఠా చేతిలో పడిన ఈ నిరుద్యోగ యువకులు లేనిపోని సమస్యలలో చిక్కుక పోతున్నారు ఇప్పుడు.

### కొత్త కార్డులు మంజూరు - బోగస్ కార్డుల రద్దు!

కొత్త రేషన్ కార్డులను ఇచ్చి, పాత కార్డులలో బోగస్‌వని తేలిన వాటిని రద్దు చేయడానికి అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. రేషన్ కార్డులకు కావాల్సిన ఆదాయ పరిమితిని ఇటీవల పెంచింది ప్రభుత్వం. గతంలో తెల్ల రేషన్ కార్డులకు ఏడాదికి 11వేల లోపు వుండాలని నిర్దేశించి వుండినారు; ఇప్పుడు దాన్ని పట్టణాలైతే 24వేలు, పల్లెలయితే 20వేల రూపాయలుగా నిర్ణయించారు. ఈ మార్పుతో గతంలో గులాబి రంగు కార్డులున్న వారిలో కొందరికి తెల్లకార్డుల అర్హత వస్తున్నది. తెల్ల రేషన్ కార్డులకు ఎక్కడ లేని గిరాకీ వుంది. ప్రతి సోమవారం కలెక్టర్, ఎమ్మార్వోలు జరిపే ఫిర్యాదుల దినం రోజు వచ్చే వందలాది అర్జీలలో సగ భాగం కార్డులకు విజ్ఞప్తులే. ఆదాయ పరిమితిలో మార్పు వల్ల జిల్లాలో కొత్తగా 30వేల మందికి తెల్ల కార్డులు ఇచ్చే అవకాశం కలుగుతుందని అంచనా. అయితే ఇదే సమయంలో జిల్లాలో దాదాపు 60వేల బోగస్ కార్డులు వున్నాయని కూడా అంచనా. వీటిలో అధిక భాగం డీలర్ల దగ్గరే వున్నాయి. బోగస్ కార్డుల ఏరివేతకు గతంలో చంద్రబాబు సర్కారు చాలా ప్రయత్నాలు చేసింది. కానీ ఎప్పటికప్పుడు అది వివాదాస్పదం కావడం; ప్రజలలో వ్యతిరేకత పెల్లుబకడంతో ఆ పని పూర్తి చేయలేక పోయాడు చంద్రబాబు. కొత్త కార్డులు ఇస్తున్నాము కాబట్టి పాతవాటిలో బోగస్ తీసివేతను జనం వ్యతిరేకించరన్న ఆశతో ఆ ప్రయత్నం మొదలు పెట్టారు. ఇందుకోసం రెవెన్యూ, పౌర సరఫరా శాఖల సిబ్బందితో సర్వే ప్రారంభించారు. ఇల్లిల్లు తిరిగి కొత్త కార్డుల అర్హత కల్గిన వారి వివరాలు సేకరించడంతో పాటు; కీ రిజిష్టర్ ఆధారంగా పాత కార్డుల పరిస్థితిని సైతం విచారిస్తారు ఈ సిబ్బంది. మార్చి నెలాఖరులోపల సర్వే పూర్తి చేసి, ఏప్రిల్‌లో కొత్త కార్డులివ్వాలన్నది ప్రయత్నం. మునిసిపల్ ఎన్నికల లోగా కార్డుల పంపిణీ జరిపిస్తే కాసిన్ని ఎక్కువ ఓట్లు కాంగ్రెస్‌కు పడతాయన్నది ఆశ.


# HOTEL PRESIDENT'S INN

V.R.C. Centre, Nellore.

**GRAND OPENING ON 21ST FEB, MONDAY AT 9AM**

ALL ARE



INVITED

**ACCOMMODATION**

The choice of Accommodation includes 35 elegantly appointed rooms & spacious suites

**BANQUET HALL**

A Magnificient & Spacious Hall where you can have your Banquets, Seminars, Symposiums, Marriages, Private parties in Comfort & Style.

**RESTAURANT**

Our speciality restaurant serves fine South Indian, North Indian, Continental, Tandoor and Chinese Cuisine.

*Hotel Inauguration by*

Sri Anam Vivekananda Reddy
M.L.A., Nellore

*Restaurant Inauguration by*

Sri Anam Ramanarayana Reddy
M.L.A., Rapur

*Banquet Hall Inauguration by*

Sri Kambham Vijaya Rami Reddy
Ex. M.L.A., Udayagiri


*Chief Guests*

Sri Amaravathi Krishna Reddy
President, Nellore Dt. Hotels Association

Sri Rudresh Igal
Well known Industrialist

Ch.V.Ramana Reddy,
Managing Director





శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
మాజీ ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యులు

# జన్మదిన శుభాకాంక్షలు

అనునిత్యం ప్రజా సేవకే అంకితమైన మనసున్న మంచి మనిషి
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మా దైవం, మా పెద్దాయన
**శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి**
(మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు)
70వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు.
భగవంతుడు వారికి ఆయురారోగ్యాలతో
నిండు నూరేళ్ళ ప్రసాదించాలని మనసారా కోరుకుంటూ...





**తుంగా గిరిధర్ రెడ్డి**
జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు


Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.